జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 20 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 295 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## కవాడిగూడలో స్పా సెంటర్‌లో

# భార్యను కత్తితో పొడిచి చంపిన భర్త



**హైదరాబాద్ మే 19 (ప్రజా జ్యోతి ) :**
హైదరాబాద్ నగరంలో మంగళవారం ఒక ఘోర హత్య కలకలం రేపింది. కట్టుకున్న భార్యపై ఉన్న కోపంతో, ఆమె పనిచేస్తున్న చోటికే వెళ్లిన ఒక భర్త.. కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి అతి కిరాతకంగా చంపేశాడు.స్పా సెంటర్‌లోకి చొరబడి ఈ ఘాతుకానికి ఒడిగట్టడం స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం.. బహదూర్‌పూర్ పరిధిలోని కిషన్‌బాగ్‌లో నివసిస్తున్న బంగి దేబోరా అనే మహిళ కవాడిగూడలోని ఒక ప్రముఖ స్పా సెంటర్‌లో బ్యూటీషియన్‌గా పనిచేస్తోంది. గత కొంతకాలంగా దేబోరా, ఆమె భర్త మధ్య కుటుంబ కలహాలు నడుస్తున్నాయి. రోజూలాగే మంగళవారం ఉదయం కూడా భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. తీవ్ర మనస్తాపానికి గురైన దేబోరా, ఆ గొడవను పక్కనబెట్టి తన విధులకు హాజరయ్యేందుకు కవాడిగూడలోని స్పా సెంటర్‌కు వచ్చేసింది.భార్య తనతో గొడవపడి వెళ్లడాన్ని తట్టుకోలేకపోయిన భర్త, ఆమెపై తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయాడు. ఎలాగైనా ఆమెను అంతమొందించాలనే పగతో కత్తితో కవాడిగూడకు బయలుదేరాడు. కవాడిగూడ రత్నదీప్ బిల్డింగ్‌లోని నాల్గో అంతస్తులో ఉన్న స్పా సెంటర్‌కు చేరుకున్న నిందితుడు, ఒక్కసారిగా లోపలికి చొరబడ్డాడు. అక్కడ పనిచేస్తున్న దేబోరాపై తను వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమె తేరుకునే లోపే కత్తితో పలుమార్లు పొడవడంతో, తీవ్ర రక్తస్రావమై దేబోరా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. స్పాలోని ఇతర సిబ్బంది భయంతో కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. హత్య చేసిన అనంతరం పోలీస్ స్టేషన్‌లో లొంగుబాటు కవాడిగూడలో భార్యను దారుణంగా హత్య చేసిన అనంతరం నిందితుడు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు.

మరోవైపు సమాచారం అందుకున్న గాంధీనగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే ఈ హత్యకు ప్రధాన కారణమని భావిస్తున్న పోలీసులు, కేసు నమోదు చేసుకుని నిందితుడిని పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు. పట్టపగలే కవాడిగూడ లాంటి రద్దీ ప్రాంతంలో ఈ దారుణం జరగడంతో స్థానికులు షాక్‌కు గురయ్యారు.

**గొడవపడి స్పాకు వెళ్లిన భార్య వెంబడించి మరీ దాడి**

**హత్య చేసిన అనంతరం పోలీస్ స్టేషన్‌లో లొంగుబాటు**



# ఎమ్మెల్యేను కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం

- పుష్పగుచ్చంతో ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం
- పార్టీ పటిష్టత, ప్రతిష్టను మరింత పెంపొందించాలి
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి పొందాలి
- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- కార్యకర్త ఏ స్థాయికైనా చేరడం కాంగ్రెస్ లోనే సాధ్యం



**యాచారం, మే 19 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ పటిష్టతను మరింత పెంచుతూనే పార్టీ ప్రతిష్టను ప్రజల్లో మరింత పెంపొందించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటే శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మంగళవారం ఎమ్మెల్యేను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో నాయకుల, కార్యకర్తల సహకారంతో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో ప్రజాదరణ పొందుతుందని ఆ ప్రజాదరణ అదే తరహాలో కొనసాగేలా మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పథకాల లబ్ది అర్హులందరికీ అందజేయడంతో పథకాల ప్రయోజనం పొందాలన్నారు. అభివృద్ధికి అవరోధంగా అడ్డొచ్చే ఏ శక్తినైనా ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి సముచితమైన గౌరవం లభిస్తుందని చెప్పారు. కష్టపడి పని చేసే కార్యకర్త ఏ స్థాయికైనా చేరుకోగలడం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు. తనకు అప్పగించిన బాధ్యతల్ని నమ్మకంతో నిర్వహిస్తానని బాధ్యతల్ని అప్పగించిన అధిష్టానానికి శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సంపత్, మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్, నాయకులు ఆడాల గణేష్, సికిందర్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యేలు కలిసిన వారిలో ఉన్నారు.

# కవితమ్మ సమక్షంలో టిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**100 మందితో బేగరి రాజు చేరిక -- పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్న నేతలు**





**మొయినాబాద్, మే 19 (ప్రజా జ్యోతి):**
ఉద్యమ బిడ్డ, టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో భారీ రాజకీయ చేరికలు చోటుచేసుకున్నాయి. తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలోకి ఆహ్వానించబడ్డారు. ముఖ్యంగా బేగరి రాజు తన అనుచరులతో కలిసి పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీలో చేరిన వారిలో యండి అన్వార్ ఖాన్, మేకగూడెం భిక్షపతి, షేక్ మహమ్మద్ నూర్ భాయ్, చాకలి విక్రమ్, బొక్క సురేందర్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్ ముదిరాజ్, చాకలి వినోద్ కుమార్, ఎండి ఇనుస్, మాలని రాజు, గాండ్ల సంతోష్, కుమ్మరి జనార్ధన్, బోద భాస్కర్, మంగలి శివ, ఎండి వినాయక్, ఎండి అలీ, ఎండి అయ్యా, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం కోసం టిఆర్ఎస్ పార్టీ పనిచేస్తోందని, కవితమ్మ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

# ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ప్రభాకర్ యాదవ్ నియామకం

**శుభాకాంక్షలు తెలియచేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్**

**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ ని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి కల్యాణిదుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకరావడమే తమ లక్ష్యమని తెలియచేస్తూ, బీసీ ల ఐక్యత కోసం పోరాడుతూ, రాష్ట్రంలో బీజేపీ అధిష్టానం చెప్పినట్టు బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యేందుకు కృషి చేస్తామని తెలియచేశారు. అలాగే తనకు శుభాకాంక్షలు తెలియచేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే బండారి ప్రత్యేక చొరవ





**ఉప్పల్, మే 19, ప్రజా జ్యోతి :** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం లో తాగునీటి సరఫరా మురుగునీటి వ్యవస్థల దుస్థితిపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఎచ్ఎంఅబ్ల్యూఎస్ఎస్బీ) మేనేజింగ్ డైరెక్టర్ పంకజ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బగాయత్ లోని కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నియోజకవర్గంలో అత్యవసరం గా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదించి, ప్రాధాన్యత ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా సక్రమమైన మురుగు నీటి పారుదల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

## శంషాబాద్ నూతన తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ ను సన్మానించిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

– రైతులకు సంబంధించిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
– శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్



**రాజేంద్రనగర్, మే 19 (ప్రజా జ్యోతి):** రైతులకు సంబంధించిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అమర్ లింగం గౌడ్ ను మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు నెలలుగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులకు సంబంధించిన భూమి సమస్యలు పరిష్కారం కావడం లేదని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు ఇబ్బందులు కలవకుండా సమస్యలకు పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు.

## శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ ను సన్మానించిన సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్



**రాజేంద్రనగర్, మే 19 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అమర్ లింగం గౌడ్ ను మంగళవారం శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ గ్రామానికి చెందిన నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో రైతులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి న్యాయబద్ధంగా ఉంటే పరిష్కరించడానికి కృషి చేస్తానని సర్పంచ్ ప్రభాకర్ గౌడ్ కు తహసిల్దార్ సూచించారు. సుల్తాన్ పల్లి గ్రామంలో ఏమైనా భూ సమస్యలు, రైతులకు సంబంధించిన సమస్యలు ఉంటే తప్పకుండా మీ దృష్టికి తీసుకు వస్తామని సర్పంచ్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు శివ కుమార్, వార్డ్ సభ్యులు రాజు గౌడ్,నాయకులు శివ కుమార్ గౌడ్ , సిద్దిక్ తదిరులు పాల్గొన్నారు.

## మెడిసుర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

– ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొవాలి
– మెడిస్యూర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ధనుంజయ



**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ధనుంజయ సహకారంతో మెడిస్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, హైటు, వెయిట్ తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. మార్కెటింగ్ హెడ్ సందీప్ మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆనందంగా గడపవచ్చని ఆయన తెలిపారు. డాక్టర్ సింధూజ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు.

# రేషన్ బియ్యం కొలతలలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

– రంగారెడ్డి జిల్లా తూనికల కొలతల ఇన్స్పెక్టర్ అశోక్ రావు
– శంషాబాద్ మండలం లోని రేషన్ డీలర్లకు సంబంధించిన వేయింగ్ మిషన్లను తనిఖీ చేసిన తూనికల కొలతల ఇన్స్పెక్టర్ అశోక్ రావు





**రాజేంద్రనగర్, మే 19 (ప్రజా జ్యోతి)** రేషన్ బియ్యం కొలతలలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా తూనికల కొలతల ఇన్స్పెక్టర్ అశోక్ రావు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని 41 రేషన్ డీలర్లకు సంబంధించిన వేయింగ్ మిషన్లను మంగళవారం శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలోనికి తెప్పించి తనిఖీలు నిర్వహించి, వేయింగ్ మిషన్లకు, సీలు వేసిన రంగారెడ్డి జిల్లా తూనికల కొలతల ఇన్స్పెక్టర్ అశోక్ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేయింగ్ మిషన్లను సంవత్సరానికి ఒకసారి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేయింగ్ మిషన్లను పరిశీలించి కొలతలలో అవకతవకలు సృష్టించకుండా మిషన్ కు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వేయింగ్ మిషన్ లో సెట్టింగ్లు చేసినట్టు తేలితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సరానికి ఒకసారి తనిఖీలు చేయడమే కాకుండా, ఆకస్మికంగా రేషన్ షాప్ లో వద్దకు వెళ్లి కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొలతలలో అవకతవకలు జరిగినట్లు తేలితే షాప్ ను సీజ్ చేసి, కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలంలోని 41 రేషన్ షాపులకు సంబంధించిన రేషన్ డీలర్లు, తూలికల కొలతల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూతపడిన 'అన్నపూర్ణ'- ఆకలితో పేదల అవస్థలు

. వాహనాల పార్కింగ్‌గా మారిన రూ.5 భోజన కేంద్రం
. తక్షణమే పునఃప్రారంభించాలని స్థానికుల విజ్ఞప్తి





**బోయిన్‌పల్లి, మే19. (ప్రజాజ్యోతి):** పేదల ఆకలి తీర్చాల్సిన అన్నపూర్ణ క్యాంటీన్ కేంద్రం ప్రస్తుతం నిరుపయోగంగా మారి వాహనాల పార్కింగ్ స్థలంగా మారింది.మల్కాజ్గిరి జోన్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి 264 డివిజన్‌లో చివరి బస్సు స్టాప్ సమీపంలో ఏర్పాటు చేసిన రూ.5 భోజన కేంద్రం నెలలుగా మూతపడటంతో పేదలు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్నపూర్ణ భోజన కేంద్రాలను ప్రారంభించింది.అనంతరం ఇందిరా క్యాంటీన్ పేరుతో పథకాన్ని కొనసాగిస్తూ నగరంలోని కార్మికులు, నిరుపేదలకు ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టింది. కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ఈ కేంద్రాలు ఒకప్పుడు పేదలకు పెద్ద అండగా నిలిచాయి.అయితే ఓల్డ్ బోయినపల్లిలోని ఈ క్యాంటీన్ ప్రస్తుతం మూతపడి ఉండటంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం ముందు భాగం పూర్తిగా వాహనాల పార్కింగ్‌కే పరిమితమైందని, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.పెరుగుతున్న ధరల నేపథ్యంలో రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, నిరాశ్రయులకు రూ.5 భోజనం ఎంతో ఉపయోగపడేదని చెబుతున్నారు.

**. మళ్లీ ప్రారంభిస్తే ఎంతోమందికి ఊరట**

ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్న పేద కుటుంబాలకు ఇలాంటి క్యాంటీన్లు ఎంతో అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి మూతపడిన అన్నపూర్ణ క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.

# 25న కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం

– బీఆర్ఎస్ కార్యకర్తలకు ముద్దం నరసింహ యాదవ్ పిలుపు





**బోయిన్‌పల్లి, మే 19(ప్రజా జ్యోతి):** మే 25న కూకట్‌పల్లిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సభను విజయవంతం చేయాలని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళవారం ఉదయం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్స్‌లో జరగనున్న కేటీఆర్ సభకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓట్ల తొలగింపు అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పలుచోట్ల అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడుతున్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా పేదలు, వృద్ధులు, మధ్యతరగతి ప్రజల ఓట్లు తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ జాబితాలను పరిశీలించి, తొలగించబడిన ఓట్ల వివరాలను సేకరించాలని కార్యకర్తలకు సూచించారు. బాధితులకు తిరిగి ఓటు నమోదు చేయించేందుకు సహాయం చేయాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, ప్రజా సమస్యలను బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కర్రె జంగయ్య, బలవంత్ రెడ్డి, హరినాథ్, గడ్డం నర్సింగ్, ఖదీర్, లలిత, పోచయ్య ,మట్టి శ్రీను, బుర్ర యాదగిరి, చందు యాదవ్, ఉదయ రాణి, దుర్గ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో కొత్త రోడ్డు నిర్మాణం పూర్తి.

– అభివృద్ధి ధ్యేయం, ప్రజా సేవే మార్గం
– యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారం అరుణ్ పటేల్



**ఉప్పల్, మే 19, ప్రజా జ్యోతి :** పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆకారపు అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కాలనీ వాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. కాలనీలోని శ్రీ కన్యకా పరమేశ్వరి గుడి నుండి గాంధీ హైస్కూల్ వరకు నిన్న కొత్త సిమెంట్ రోడ్డు వేయడం జరిగింది. బస్తి బాట సమయంలో కాలనీ సమస్య లను తెలుసుకుని, రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చి కాలనీవాసులు మందముల పరమేశ్వర్ రెడ్డి స్వయంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించి పరమేశ్వర్ రెడ్డి అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు తొందరగా కంప్లీట్ చేయాలి అని చెప్పి ఆదేశాలు ఇవ్వడం జరిగింది తన మాట ప్రకారం అతి తక్కువ కాలంలోనే నిధులను మంజూరు చేయించి ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించారు. కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, నిన్న అరుణ్ పటేల్ రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో ఆయనే స్వయంగా దగ్గరుండి పనుల నాణ్యతను పర్యవేక్షించారు.తరలివచ్చిన కాలనీ వాసులుఎఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు రాగి వెంకటరెడ్డి, శివ గౌడ్, పూజారి సోమయ్య గౌడ్, హరీష్ చారి, మల్లయ్య, యాదగిరి, పొట్టేలు పరమేష్, సత్తయ్య, చోట రాజేష్, కిషోర్, భాను, కృష్ణ, నాగేష్,కాలని యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసినందుకు కాలనీవాసులు ధన్యవాదాలు చెప్పడం జరిగింది"అభివృద్ధే ధ్యేయం – ప్రజా సేవే మార్గం"

## అభాగ్యులకు,దివ్యాంగులకు అండగా నిలుస్తున్న ఉన్నతిడశిక్ష ఫౌండేషన్

**తలకొండపల్లి,మే 19 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని అభాగ్యులు,దివ్యాంగులకు మరియు పేద విద్యార్థులకు ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సెక్రెటరీ బండి రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు.నేడు మండల పరిధిలోని ఎక్స్ రోడ్డు సమీపంలో గల ఆగస్త్య హాస్పిటల్ పక్కన ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభాగ్యులుదివ్యాంగులకు కుట్టు మిషన్లు,తోపుడు బండ్లు,ట్రైసైకిల్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ సెక్రటరీ బండి రఘుపతి తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,నాయకులు,యువకులు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి,యూఎస్ఏ చైర్మన్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డిలు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, మే 19, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంగళవారం ఉప్పల్ లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉప్పల్‌కు చెందిన అరటికాయల వెంకటేష్ మాతృమూర్తి అరటికాయల వీరమణి ఇటీవల మరణించడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఉప్పల్ గాంధీ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగారం వెంకటేష్ తండ్రి నాగారం కొమురయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి తన సానుభూతి తెలిపి, ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. " అరటికాయలవీరమణి" "నాగారం కొమురయ్య " మన మధ్య లేకపోవడం తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ఈ బాధను తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. కష్ట సమయంలో మేమంతా మీకు తోడుగా ఉంటాం" అని అన్నారు.

# ఎంసెట్ 2026 రాష్ట్రస్థాయి తొలిర్యాంక్ మల్లాడి రుషి కి అభినందనలు

**– మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీ ఆర్**





**ఉప్పల్, మే 19, ప్రజా జ్యోతి :** ఎంసెట్ -2026 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 156.63 మార్కులతో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంక్ సాధించిన చిలుక నగర్ డివిజన్‌కు చెందిన ప్రతిభావంతురాలు కొండల్ రెడ్డి కుమార్తె మల్లాడి రుషికి మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీ అర్ ) హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కే టీ అర్ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా రుషి ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కే టీ అర్ నివాసం నానక్ రామ్ గూడ కి తీసుకెళ్ళి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి చదివి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. మల్లాడి రుషి విజయం చిలుక నగర్ డివిజన్‌తో పాటు మొత్తం ఉప్పల్ నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. నేటి యువత లక్ష్యసాధన కోసం పట్టుదలతో ముందుకు సాగితే ఎలాంటి విజయాన్నైనా అందుకోవచ్చని రుషి నిరూపించిందని కొనియాడారు.అలాగే విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన నిరంతర శ్రమతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం విద్యార్థి అంకితభావం కలిసి విజయానికి పునాది అవుతాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్లాడి రుషి సాధించిన ఘన విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, తెలంగాణ విద్యార్థులు దేశ స్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. రుషి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలి

**– మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి**
**– రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి**
**– మైలార్దేవుపల్లి లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి**





**రాజేంద్రనగర్, మే 19 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.స్వర్ణ కుమారి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను , సిబ్బంది హాజరు పట్టికను ,హాస్పిటల్ లోని బెడ్లను , మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ లను హాస్పిటల్ ఆవరణను పరిశీలించారు. గర్భిణీలకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, అన్ని రకాల వైద్య సేవలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని, ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఏర్పాటు చేయాలని అన్నారు.మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, రక్తహీనత ఉన్నవారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు వేచి ఉండే ప్రాంతంలో కూర్చునే ఏర్పాట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు చేరుకోవాలని, వైద్యులు మరియు సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవా భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**– వాహనాదారులకు తెలిసేలా స్పష్టమై సైన్ బోర్డులు**
**– ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు వేగవంతం**
**– ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**





**ఉప్పల్, మే 19, ప్రజాజ్యోతి :** ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున ఉప్పల్ ఎక్స్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనదారులకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించేలా సరైన డైవర్షన్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నిర్వహణలో సమన్వయం పెంచాలని అధికారులకు సూచనలు చేశారు. ఫ్లైఓవర్ పిల్లర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. నగర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం మరియు మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలోలో ఉప్పల్ జోనల్ కమిషనర్, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఉప్పల్ ఎల్బీ నగర్ ట్రాఫిక్ డీసీపీలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం... 25న జరిగే విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**– కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శక్తిని మరోసారి చాటిచెప్పేలా ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెపిహెచ్‌బి, బాలాజీనగర్ ప్రాంతాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న భారీ కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే ఎమ్మెల్సీలు కె నవీన్ కుమార్, శంభీపూర్ రాజు ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారని వెల్లడించారు.“సర్ పేరుతో ఓట్ల తొలగింపు జరుగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల ఓట్లను కూడా తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుపై అప్రమత్తంగా ఉండాలి” అని సూచించారు. “కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి” రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప కొత్తగా ప్రజలకు ఉపయోగపడే పనులు కనిపించడం లేదని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా జరిగాయని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా కేసీఆర్ పాలన సాగిందన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచే అనేక పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తుచేశారు.“

**– ప్రచారం ఎక్కువ... అభివృద్ధి శూన్యం”**

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హోర్డింగులు, ప్రకటనలకే పరిమితమైందని, ప్రజలకు కనబడే అభివృద్ధి మాత్రం లేదని మండిపడ్డారు. ఇప్పటికే నిర్మించిన పార్కుల్లో మొక్కలకు నీళ్ల పోయే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. హైదర్‌నగర్ నుంచి స్కైవే నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును కూడా నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రారంభించిన డ్రైనేజ్ పనులకు కూడా నిధులు విడుదల చేయడం లేదని అన్నారు.

**కక్ష రాజకీయాలే తప్ప అభివృద్ధి లేదు**

ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి రాజకీయాలకన్నా కక్షపూరిత రాజకీయాలకే ప్రాధాన్యత పెరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. వ్యాపారాలు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రోటోకాల్ వ్యవహారాల్లో కూడా సంబంధం లేని వ్యక్తులను చేర్చి రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని విమర్శించారు.





చివరగాచివరగా ఈ నెల 25న కే.టి. రామారావు అధ్యక్షతన జరిగే బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, పి. శ్యామలరాజు, బండి, మధుసూదన్ రెడ్డి, యర్రా నాగేశ్వరరావు, బసల శ్రీనివాసరావు, సాయి చౌదరి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరాజు, జగన్, ధారాసింగ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ వ్యాపారాలకు గ్లోబల్ వృద్ధి వేదికగా దుబాయ్



**హైదరాబాద్, మే 19 (ప్రజా జ్యోతి) :** దుబాయ్ చాంబర్స్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మూడు చాంబర్లలో ఒకటైన దుబాయ్ చాంబర్ ఆఫ్ కామర్స్ క్యూ-1 2026 లో 3,995 కొత్త భారతీయ కంపెనీలు చాంబర్ లో చేరినట్లు దుబాయ్ చాంబర్స్ ప్రెసిడెంట్, సీఈఓ హెచ్.ఈ.మొహమ్మద్ అలీ రషీద్ లూటా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, ఎండీ డా.జాయ్ అలుక్కాస్, ఇండియన్ బిజినెస్ అండ్ ప్రొఫెషనల్ కౌన్సిల్ చైర్మన్ సిద్దార్ద్ బాలచంద్రన్, అప్కార్ప్ హోల్డింగ్ చైర్మన్, అపారెల్ గ్రూప్ యజమాని నీలేశ్ వేద్ లతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ చేరికతో క్లిష్టమైన ప్రపంచ వ్యాపార పరిస్థితుల మధ్య భారత్, దుబాయ్ మధ్య ఆర్థిక, వ్యాపార సంబంధాలు మరింత బల పడుతున్నాయని సూచిస్తోందన్నారు. మార్చి 2026 చివరి నాటికి దుబాయ్ చాంబర్ ఆఫ్ కామర్స్ లో క్రియాశీల సభ్యులుగా నమోదైన భారతీయ కంపెనీల మొత్తం సంఖ్య 84,088కు చేరుకున్నట్లు చెప్పారు. దీంతో దుబాయ్ లో అతిపెద్ద విదేశీ వ్యాపార వర్గంగా భారత్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుందని తెలిపారు.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**– ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ టీచర్స్ కాలనీలో సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, భద్రతా పరికరాలు అందించాలని, పని సమయంలో ప్రమాదాలకు గురైన వారికి తగిన నష్టపరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అవసరమైతే కార్మిక హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురు సభ్యులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద రెడ్డి ఉద్యమకారులు మాధవరం నరసింహారావు మల్లేశం గౌడ్ అధ్యక్షులు నరసింహ ఉపాధ్యక్షులు రాఘవేంద్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ కార్యదర్శి అంజి కోశాధికారి ఆంజనేయులు బీఆర్ఎస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి ఎంకెఎన్‌ఆర్ గార్డెన్‌లో ఈనెల 25న బీఆర్ఎస్ భారీ కార్యకర్తల సమావేశం

**– ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**– ఫతేనగర్ డివిజన్ నుంచి భారీగా తరలిరావాలని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**కూకట్‌పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ శక్తి ప్రదర్శనకు వేదిక సిద్ధమవుతోంది. ఈనెల 25వ తేదీన కూకట్‌పల్లిలోని ఎంకె ఎన్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసమావేశంలో 2026 అంశంతో పాటు రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి బలోపేతం వంటి కీలక అంశాలపై విస్తృత చర్చ జరగనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధ్యక్షతన డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా హాజరవుతున్న ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకమైందని పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని, పార్టీ ఆదేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలేనని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించిన పండాల సతీష్ గౌడ్, ఈనెల 25న జరిగే సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కేటీఆర్ సందేశాన్ని వినాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపన్ పల్లి తండాలో 3.7 కేజీల గంజాయి పట్టివేత



**శేరిలింగంపల్లి,మే 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి లో గోప్పనపల్లి తాండ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సిటీ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఆర్.హుస్సేన్,అసి ఫుల్ మియా అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 3.7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ సిటీ వెంకటేశ్వర్లు తెలిపారు.



**అదేవిధంగా దూల్పేట్ లో 1.630 కేజీల గంజాయి పట్టివేత..**

దూల్పేట జాలి హనుమాన్ మందిర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సీఐ మహేష్ సిబ్బంది కలిసి 14-10-133 ఇంటిపై దాడి నిర్వహించి 1.630 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.గంజాయి తోపాటు రూ. 21,850 నగదును కూడా సీజ్ చేశారు.ఈ కేసులో అరవింద్ సింగ్ ను అరెస్ట్ చేశారు.ఇదే కేసులో మనీష్ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ మహేష్ తెలిపారు. నిందితున్ని గంజాయిని నగదును దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి)** :శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ 2 కాలనీ లోని నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ సహకారంతో డివిజన్ లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, నాగేష్ గౌడ్, అభిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ సేవలను ప్రారంభించింది

– వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అనుభవాన్ని అందిస్తోంది

**శేరిలింగంపల్లి,మే 19 (ప్రజాజ్యోతి)**:భారతి ఎయిర్‌టెల్ ఈరోజు ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ సేవలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. 5జి స్లైసింగ్ టెక్నాలజీ ఆధారంగా రూపొందించిన ఈ కొత్త సేవ, పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు మరింత మెరుగైన,స్థిరమైన నెట్‌వర్క్ అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించబడింది. నిరంతర కనెక్టివిటీపై ఆధారపడే ఉద్యోగ, వినోదం లేదా ఆన్‌లైన్ సహకార అవసరాలున్న బిజీ వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని ఈ సేవను ప్రత్యేకంగా రూపొందించారు. ఈ సేవ కోసం ఎయిర్‌టెల్ తన 5జి నెట్‌వర్క్‌ను ఆధునిక స్లైసింగ్ టెక్నాలజీ సామర్థ్యాలతో అప్‌గ్రేడ్ చేసింది.దీంతో నెట్‌వర్క్ మరింత సమర్థవంతంగా మారడమే కాకుండా,అదనపు సామర్థ్యం కూడా ఏర్పడింది. అలాగే,ఈ సామర్థ్యాన్ని ప్రయారిటీ వినియోగదారులకు మెరుగైన అనుభవం అందించేలా లక్ష్యబద్ధంగా వినియోగించే అవకాశం కలిగింది.నెట్‌వర్క్ సామర్థ్యాన్ని తెలివిగా,డైనమిక్‌గా విభజించడం ద్వారా, ట్రాఫిక్ డిమాండ్ అధికంగా ఉన్న సందర్భాల్లో కూడా పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు స్థిరమైన మరియు విశ్వసనీయమైన కనెక్టివిటీ అనుభవాన్ని ఎయిర్‌టెల్ అందిస్తోంది.గత ఏడాదిలో యూఎస్ఏ, సింగపూర్,యునైటెడ్ కింగ్‌డమ్ మరియు మలేషియా వంటి అనేక దేశాల్లో స్లైసింగ్ ఆధారిత 5జి సేవలు ప్రారంభించబడ్డాయి. భారత్‌లో ఈ తరహా సేవను ప్రారంభించిన మొదటి సంస్థ ఎయిర్‌టెల్ కావడం విశేషం.ఇది మరింత స్మార్ట్‌గా, స్థిరంగా,భవిష్యత్‌కు సిద్ధంగా ఉన్న డిజిటల్ నెట్‌వర్క్‌ను నిర్మించేందుకు ఎయిర్‌టెల్ చేస్తున్న నిరంతర పెట్టుబడిని ప్రతిబింబిస్తుంది. అలాగే, ఆధునిక సాంకేతికతను వినియోగదారుల కేంద్రంగా ఉన్న ఆవిష్కరణలతో కలిపే దాని నిబద్ధతను మరింత బలపరుస్తుంది. ప్రారంభంపై స్పందిస్తూ, ఎయిర్‌టెల్ సీఈఓ శశ్వత్ శర్మ ఇలా అన్నారు.ఎయిర్‌టెల్‌లో మా దృష్టి వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచే అర్థవంతమైన ఆవిష్కరణలను అందించడంపైనే ఉంది.ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్' 5జి స్లైసింగ్ టెక్నాలజీ ఆధారంగా రూపొందించిన మా తాజా ఆవిష్కరణ.ఇది మా వినియోగదారులకు మరింత ఉత్తమమైన,నమ్మకమైన,స్థిరమైన అనుభవాన్ని అందిస్తుంది వారు ట్రాఫిక్‌లో ఉన్నప్పటికీ క్లయింట్ కాల్‌లో పాల్గొంటున్నా, గుంపుగా ఉన్న కచేరీలో స్ట్రీమింగ్ చేస్తున్నా లేదా రద్దీగా ఉన్న మార్కెట్‌లో క్యాబ్ బుక్ చేస్తున్నా.ఎయిర్‌టెల్ ప్రాధాన్యత సేవ అన్ని పోస్ట్‌పెయిడ్ ప్లాన్లలో ఉన్న వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కస్టమర్లు ఈ ప్రయోజనాన్ని స్వయంచాలకంగా పొందడం ప్రారంభిస్తారు.ప్రీపెయిడ్ వినియోగదారులు లేదా ఎయిర్‌టెల్ ప్రాధాన్యత పోస్ట్‌పెయిడ్‌కు మారాలనుకునే కస్టమర్లు ఎయిర్టెల్ యాప్ ద్వారా లేదా సమీపంలోని ఎయిర్‌టెల్ స్టోర్‌ను సందర్శించడం ద్వారా సులభంగా మార్పు చేసుకోవచ్చు.

## నేడు సిడి తాండకు ఎమ్మెల్యే రాక

రూ.20 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభోత్సవం

కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్



**కొత్తూర్ మే 19 (ప్రజా జ్యోతి)**: నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని నేడు ఉదయం 10 గంటలకు అయ్యప్ప టెంపుల్ సమీపంలోని రెడ్డి కాలనీలో సర్పంచ్ గబ్రు చౌహన్ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న పాల్గొన్ననున్నట్లు కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,మీడియా సోదరులు,పార్టీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## ఘనంగా కర్మన్‌ఘాట్‌లో భాగ్యలక్ష్మి బేకర్స్ ప్రారంభోత్సవం

– ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి**: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కర్మన్‌ఘాట్‌లో బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన లి"భాగ్యలక్ష్మి బేకర్స్"లిను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం నిర్వహించిన ఆయన, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడానికి ఇటువంటి వ్యాపార సంస్థలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ స్థానిక వ్యాపార సంస్థలకు ప్రజలు ప్రోత్సాహం అందించాలని కోరారు. నిర్వాహకులు మహేష్ బాటి, వివేక్ బాటి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన బేకరీ ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# డిష్ టీవీ దక్షిణ భారతంపై మరింత దృష్టి

– ప్రాంతీయ భాషా ఆధారిత వినోదం, అంతరాయం లేని వీక్షణ అనుభవం

**శేరిలింగంపల్లి,మే19 (ప్రజాజ్యోతి)**: భారతదేశంలో అత్యంత చురుకైన సాంస్కృతిక వైవిధ్యంతో కూడిన వినోద మార్కెట్లలో ఒకటైన దక్షిణ భారతదేశంపై తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ,డిష్ టీవీ ఇండియా లిమిటెడ్ ప్రాంతీయ భాషా అభిరుచులు,సరసమైన వినోదం,రోజువారీ అంతరాయం లేని వీక్షణ అనుభవాన్ని కేంద్రంగా చేసుకుని ప్రత్యేకంగా రూపొందించిన కొత్త సౌత్ ఇండియా ఆఫర్‌ను ప్రకటించింది.మారుతున్న వినియోగదారుల వీక్షణ అలవాట్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ కొత్త ఆఫర్‌లో నెలకు కేవలం రూ.149 నుంచి ప్రారంభమయ్యే ప్రాంతీయ భాషా ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో వినోదం,సినిమాలు, ప్రాంతీయ కార్యక్రమాలు,క్రీడా కంటెంట్ సమ్మిళితంగా దక్షిణ భారత ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా అందించబడుతుంది.దక్షిణ భారతదేశం దేశంలోనే అత్యంత శక్తివంతమైన టెలివిజన్ మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది. ఇక్కడ వినోద వినియోగం భాష, సినిమాలు, కుటుంబ వీక్షణ అలవాట్లు,స్థానిక కథనాలతో బలమైన అనుబంధాన్ని కలిగి ఉంది. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ భాషా కుటుంబాల్లో ప్రాంతీయ వినోదానికి ప్రత్యేక ఆదరణ కొనసాగుతుండగా, టెలివిజన్ ఇప్పటికీ కుటుంబాల రోజువారీ జీవితంలో కీలక పాత్ర పోషిస్తోంది.ఈ మారుతున్న వినియోగదారుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని, డిష్ టీవీ తన మెరుగైన ఆఫర్‌ను సంబంధిత కంటెంట్‌ను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు,వినియోగదారులకు మెరుగైన సౌకర్యం,నిరంతర సేవలు అధిక విలువను అందించేలా రూపొందించింది. నెలకు కేవలం రూ.149 నుంచి ప్రారంభమయ్యే ఈ ఎంట్రీ ప్యాక్‌లో వినోదం క్రీడలకు సంబంధించిన విభిన్న ఛానళ్ల సమ్మేళనం అందుబాటులోఉంటుంది. అందించాలనుకుంటున్నాం అని తెలిపారు.డిష్ టీవీ ఇండియా లిమిటెడ్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ సుఖ్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ...ప్రస్తుత వినియోగదారులు విలువ, సౌలభ్యం మరియు తమ భాషా అభిరుచులకు




అనుగుణమైన వినోద అనుభవాలను కోరుకుంటున్నారు. మా కొత్త దక్షిణ భారత ఆఫర్ ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. అందుబాటు ధరలు, బలమైన ప్రాంతీయ కంటెంట్ ఎంపికలు, మరియు అంతరాయం లేని సేవలను ఒకే వేదికపై అందించడం ద్వారా కుటుంబాలకు మరింత సులభమైన వినోద అనుభవాన్ని అందించడమే మా ఉద్దేశ్యం అని తెలిపారు.

# సుందరయ్య ఆచరణలో పని చెయ్యడమే సుందరయ్య కీ నిజమైన నివాళి

– సీపీఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

**బాలానగర్, మే 19 (ప్రజా జ్యోతి)** : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందు తీసుకెళ్దాం అని సిపిఎం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం బాలానగర్, కూకట్ పల్లి మండలం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనగర్ ఆఫీసులో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొని మాట్లాడుతూ హైదర్ అలీ ఖాన్ సుందరయ్య ని గుర్తించి పార్టీలోకి తీసుకొచ్చారని ఆ తర్వాత అమీర్ హైదర్ అలీ ఖాన్ జైలుకెళ్లాక సుందరయ్య దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు



ఉద్యమాన్ని నిర్వహించడంలో కీలకపాత్ర వహించారని తెలిపారు. గొప్ప పార్లమెంటేరియన్ గా శాసనసభ పక్ష నేతగా పనిచేశారని పార్లమెంట్కు అంగు,ఆర్భాటాలు లేకుండా సైకిల్ పైనే వెళ్లారని పార్లమెంట్లు అనేక విశ్లేషణలు చేశారని, ఇప్పుడు ఉన్నటువంటి పాలకులు అంగుళాల పాటలతో రాజకీయాలు చేస్తున్నారని, కానీ సుందరయ్య నిరాహారతో నా జీవితాంతం ప్రజల కోసం సేవ చేశారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై సామాన్యులపై రోజురోజుకు అనేక భారాలు మోపుతుందని పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాలుంటాయని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్లను తీసుకొచ్చి కార్మికులకు అనేక నష్టాలకు గురి చేస్తున్నారని అన్నారు. కులాలను మతాలను ఉపయోగించి ప్రజల్ని చీల్చి ఎన్నికల్లో లబ్ది పొందుతున్నారని తెలిపారు కావున ఈ విధానాలపై రాబోవు కాలంలో ప్రజలందరిని కలుపుకొని ఐక్య పోరాటాలు చేయాల్సి వస్తుందని ఇదే సుందరయ్య కి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.సత్తయ్య, భీమేశ్వరరావు, ఏ.విజయ, కే కృష్ణ నాయక్, శ్రీను, రాములు బోరెల్లి, సాయి రెడ్డి, జోగారావు, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో తమ కార్యకలాపాలను విస్తరించిన ఐసాల్వ్ ఇండియా

**శేరిలింగంపల్లి,మే19 (ప్రజాజ్యోతి)**: యునైటెడ్ స్టేట్స్ వ్యాప్తంగా 200,000 కంటే ఎక్కువ మంది యజమానులచే విశ్వసించబడి, 9 మిలియన్ల మంది ఉద్యోగులచే ఉపయోగించబడుతున్న హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ పరిష్కారాల ప్రదాత అయిన ఐసాల్వ్ భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడంలో ఒక కీలక ముందడుగుగా, హైదరాబాద్‌లో తమ నూతన కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించినట్లు ఈరోజు వెల్లడించింది. భారతదేశంలో ఇప్పటికే నిర్వహిస్తోన్న తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ, ఇంజనీరింగ్ ఆవిష్కరణలు, ఉత్పత్తి అభివృద్ధికి భారతదేశాన్ని ఒక వ్యూహాత్మక కేంద్రంగా ఐసాల్వ్ కొనసాగిస్తున్న పెట్టుబడులను ఈ కొత్త కార్యాలయం ప్రతిబింబిస్తుంది. ఐసాల్వ్ యొక్క ఏకీకృత పీపుల్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్‌ను ముందుకు తీసుకెళ్లడంలో,అలాగే ప్రొడక్ట్ ఇంజనీరింగ్, ఏఐ-ఆధారిత సామర్థ్యాలు,ప్లాట్‌ఫామ్ డెలివరీ విభాగాలలోని బృందాలకు మద్దతు ఇవ్వడంలో ఈ హైదరాబాద్ కార్యాలయం అత్యంత కీలకంగా నిలవనుంది. ఈ విస్తరణలో భాగంగా టెక్నాలజీ, ప్రొడక్ట్, ఇంజనీరింగ్, అలాగే పన్ను, పేరోల్ ప్రాసెసింగ్‌తో సహా బ్యాక్-ఆఫీస్ కార్యకలాపాలలో తమ ఉద్యోగుల సంఖ్యను ఐసాల్వ్ వేగంగా భారతదేశంలో పెంచుకుంటోంది. 23 నార్త్‌వెస్ట్‌లో 28,000 చదరపు అడుగుల కొత్త స్థలంలో కొలువుదీరిన ఐసాల్వ్ ఇండియా, 2027 చివరి నాటికి 400 మంది ఉద్యోగులను నియమించుకోవాలని యోచిస్తోంది.తెలంగాణ ప్రభుత్వ స్పీడ్ ఉ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ వల్లబి ఎ; ఐసాల్వ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రజ్ఞా గుప్తా; ఐసాల్వ్ చీఫ్ పీపుల్ ఆఫీసర్





అమీ మోషర్; మరియు ఐసాల్వ్ ఇండియా జనరల్ మేనేజర్ యోగేష్ మోర్, ఇతర ప్రముఖులతో కలిసి ఈ కొత్త కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ స్పీడ్ ఉ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ వల్లబి ఎ మాట్లాడుతూ.. .యునైటెడ్ స్టేట్స్ వెలుపల తమ అతిపెద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఐసాల్వ్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం మాకు సంతోషంగా ఉంది. ఈ సంస్థ గురించి నన్ను నిజంగా ఆకట్టుకున్న విషయం ఏమిటంటే, ఐసాల్వ్ ఇండియాలో 65% లింగ వైవిధ్యత, ఇది ఒక కంపెనీలో చాలా అరుదుగా కనిపిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న , అత్యంత ఆకర్షణీయమైన జీసీసీ హబ్‌లలో ఒకటిగా హైదరాబాద్ ఉద్భవిస్తోన్న తరుణంలో, ఈ కేంద్రం అత్యాధునిక హెచ్‌సీఎం టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి ప్రపంచ బృందాలతో కలిసి పనిచేస్తుంది. సరైన పర్యావరణ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, పాలన మరియు కార్యక్రమాలను అందించడం ద్వారా హైదరాబాద్‌ను ఇంజనీరింగ్ ఏఐకి ప్రపంచ రాజధానిగా మార్చాలన్న మా లక్ష్యానికి, ఐసాల్వ్ ఇండియా విస్తరణ సరిగ్గా సరిపోతుంది.ఇది హైదరాబాద్‌ను సాంకేతిక ఆవిష్కరణలకు ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తుంది అని అన్నారు.ఐసాల్వ్ ప్లాట్‌ఫామ్‌ను మేము ఎలా అభివృద్ధి చేస్తామనే విషయంలో,ఒక ముఖ్యమైన ముందడుగును ఈ విస్తరణ సూచిస్తుంది అని ఐసాల్వ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రజ్ఞా గుప్తా అన్నారు. దాదాపు 40 ఏళ్లగా, మేము హెచ్ఆర్ యొక్క నిజమైన, రోజువారీ సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి సారించాము. ఆ సవాళ్లు మారుతున్న కొద్దీ, వేగంగా ఆవిష్కరణలు చేయగల మా సామర్థ్యం కీలకంగా మారుతుంది. ఉత్పత్తి అభివృద్ధిని వేగవంతం చేయడానికి, మరింత తెలివైన, మానవ-కేంద్రీకృత పరిష్కారాలను అందించడానికి, అలాగే మా వినియోగదారుల వ్యాపారాలు సజావుగా సాగేలా చూసే పేరోల్ , పన్ను వంటి బ్యాక్-ఆఫీస్ ప్రాసెసింగ్ విధులను నిర్మించడానికి అవసరమైన ప్రతిభ , సామర్థ్యం హైదరాబాద్‌లో మాకు ఉన్నాయి..అని అన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై దుష్ప్రచారం

-- రాజకీయ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాము

– గాజులరామారం ఉషోదయ కాలనీ అధ్యక్షులు దేగల సతీష్ బాబు




**కుత్బుల్లాపూర్ మే 19(ప్రజా జ్యోతి )**: కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని, రాజకీయ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాము. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు బండి సంజయ్ , వారి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రతిపక్షాలు నాయకులు ఒక ప్లాన్ ప్రకారం లేనిపోని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రచారం ద్వారా రాజకీయ ప్రయోజితమేనని. ఒక వ్యక్తిగత ఘటనను అడ్డుపెట్టుకుని, బండి సంజయ్ సుదీర్ఘ రాజకీయ జీవితానికి మరియు వారి వ్యక్తిత్వానికి మచ్చతెచ్చేందుకు చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు గమనిస్తున్నే ఉన్నారు.ఈ క్లిష్ట సమయంలో బండి సంజయ్ వారి కుటుంబానికి మేము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాము.

## ఎన్యుమారేటర్‌పై దాడిని ఖండించిన ఎస్.జీ.టి.యు రాష్ట్ర శాఖ

– ఎన్యు మారేటర్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి

– ఎస్.జీ.టి.యు రాష్ట్ర సహా ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య



**తలకొండపల్లి,మే 19 (ప్రజాజ్యోతి)**: గండేడ్ గ్రామపంచాయతీలో సిఈఎన్ఎస్యుఎస్-2027 గృహ గణన విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయుడు డి.సంజీవ్ రెడ్డిపై కొప్పుల గోపాల్ అనే వ్యక్తి అకారణంగా దుర్భాషలాడుతూ కర్రతో దాడి చేసి గాయపరిచిన ఘటనను ఎస్.జీ.టి.యు రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండించింది.సోమవారం ఈ ఘటనపై నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ... సిఈఎన్ఎస్యుఎస్-2027 గృహ గణన విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు తగిన రక్షణ కల్పించాలని ఎస్.జీ.టి.యు రాష్ట్ర సహా ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు..

# నిబంధనలు ఉల్లంఘించి పశువుల్ని రవాణా చేయొద్దు

- మహేశ్వరం జోన్ డిసిపి నారాయణరెడ్డి
- మాల్ లో పశువుల సంత ఆకస్మిక సందర్శన
- పశువుల రవాణా కొనుగోలు విక్రయాలపై తనిఖీలు
- పశువైద్యాధికారి పశువుల ఆరోగ్యస్థితిని పరిశీలించాలి
- రవాణాకు ముందు ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**యాచారం, మే 19 (ప్రజాజ్యోతి):** నిబంధనలు ఉల్లంఘించి పశువుల్ని రవాణా చేయొద్దని, నిబంధనల ప్రకారం మాత్రమే పశువులను రవాణా చేయాలని మహేశ్వరం జోన్ డీసీపీ నారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం మాల్ లోని పశువుల సంతను డిసిపి.. ఏసిపి కేపివి రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి తో కలసి పశువుల రవాణా, కొనుగోలు, విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా యజమానులకు, వ్యాపారులకు, రవాణా డ్రైవర్లకు పలు కీలకమైన సూచనలు చేశారు. పశువుల అక్రమ వధ, పశువులపై క్రూరత్వం నియంత్రించాలని, పశువుల సురక్షిత రవాణా కోసం నిబంధనలు పాటించాలని ఆదేశించారు. పశువైద్య అధికారి పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాక రవాణాకు ముందు సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. సరైన గాలి, ఆహారం, నీరు అవసరమైన జాగ్రత్తలు లేకుండా పశువులను అధిక సంఖ్యలో వాహనాల్లో తరలించవద్దని హెచ్చరించారు. డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే పత్రాలను కలిగి ఉండాలని,




నిబంధనల ప్రకారం మాత్రమే పశువులను రవాణా చేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పలువురు పోలీసు సిబ్బంది డీసీపీ వెంటనున్నారు.

# ఖాకీల నిర్బంధంలో లంబాడీల గళం..

- కొత్తూరు ఎల్.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షుడు బాబు రాజ్ నాయక్ అక్రమ అరెస్ట్!
- ప్రభుత్వానికి గిరిజన శ్రేణుల ఘాటు హెచ్చరిక!

**కొత్తూరు మే 19 (ప్రజా జ్యోతి):** తమ ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని హెచ్ఎండిఏ పరిధిలో నిర్మించాలంటూ, హక్కుల సాధన కోసం శాంతియుతంగా పోరాడుతున్న గిరిజన పోరాట యోధులను చూసి ప్రభుత్వం వణికిపోతోందనీ కొత్తూరు ఎల్.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షుడు బాబు రాజ్ నాయక్ ఎద్దేవ చేశారు.నేడు హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాస ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎల్హెచ్పిఎస్ కొత్తూరు మండల అధ్యక్షుడు బాబురాజ్ నాయక్,యూత్ కమిటీ అధ్యక్షుడు వినోద్ నాయక్ ను ఉదయాన్నే కొత్తూరు పోలీసులు




ఆయన నివాసం వద్ద అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు.

**అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**

**ఖాకీల గస్తీకి లొంగేదే లేదు!**

లంబాడిల ఆత్మగౌరవ పోరాటాన్ని అణచివేయాలని చూడటం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం. తెల్లవారకముందే ఇళ్లపై పడి నాయకులను నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగిపోతాయనుకోవడం పాలకుల భ్రమ. ఈ అక్రమ అరెస్టులను గిరిజన సమాజం తీవ్రంగా ఖండిస్తోంది. అక్రమ అరెస్టులతో మా గుండెల్లో రగులుతున్న ఉద్యమ స్ఫూర్తిని ఆపలేరనీ నిర్బంధాలు ఎక్కువైతే తిరుగుబాటు అంతకంతకూ రెట్టింపవుతుందనీ బాబురాజ్ నాయక్ హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ప్రభుత్వ పతనం ఖాయమని భారీ ఎత్తున రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ఊపిరి పోస్తామని తీవ్రస్థాయిలో ఆయన హెచ్చరించారు.

# మౌళిక వసతులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

## : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ మే 19(ప్రజా జ్యోతి ):** పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్, బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్‌పల్లి, దేవేందర్ నగర్ ప్రాంతాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సంబంధిత శాఖల అధికారులతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ, ఇంజనీరింగ్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టితో సకల సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి వేలాది మంది పేద కుటుంబాలకు అందజేశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఆ ఇళ్ల సముదాయాల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన కనీస మౌలిక వసతులు సకాలంలో కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా



జీవించేందుకు అవసరమైన మౌలిక వసతులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, వీధిదీపాల ఏర్పాటు, రహదారుల అభివృద్ధి, రవాణా సౌకర్యాల కల్పన వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా రోజుకు రెండు సార్లు తాగునీటిని విడుదల చేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. విద్యుత్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించి, కాలనీల్లో తగినంత వీధిదీపాలను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రతి లబ్ధిదారుడికి సొంతింటి భరోసా కలిగించే విధంగా ఇంటి నెంబర్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. సముదాయాల్లో నివసిస్తున్న ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేవాలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా మందిరాల మరియు వైకుంఠ ధామాల నిర్మాణానికి తగిన స్థలాలను కేటాయించాలని అధికారులను కోరారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిష్కరించి, డబుల్ బెడ్‌రూమ్ కాలనీలను ఆదర్శవంతమైన నివాస సముదాయాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో నిజాంపేట్, బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్‌పల్లి ప్రాంతాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం ఉప కమిషనేర్, ఇంజనీరింగ్ శాఖ, హౌసింగ్ బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మే 22న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభలు..!

## - విజయవంతం చేయాలన్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**ఇబ్రహీంపట్నం మే 19 ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న నిర్వహించే జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మే 22వ తేదీన జిల్లాస్థాయి సభలు సమర్ధవంతంగా నిర్వహించాలనే ప్రభుత్వ సూచనల మేరకు రంగారెడ్డి జిల్లాలో జిల్లాస్థాయి సభను నిర్వహించేందుకు అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి సభను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి సభలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు



సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాస్థాయి సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, జిల్లాస్థాయి సభలో ఆర్డీఓలు, తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన



కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ జూమ్ మీటింగ్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, డీఆర్ఓ శారద, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, డిపిఓ సురేశ్ మోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ మే 19(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు,



అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు _న్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. అదే విధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురూ ఆహ్వానించారు.

# సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి శుభకార్యాల ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు లికూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మే 19(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు సమస్యలపై కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం మరియు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ మరియు మంచి నీటి సరఫరా, కాలనీలలో వీధి



దీపాలు ( స్ట్రీట్ లైట్స్ ) వంటి ఇతర సమస్యలపై వారిని కలిసి వినతి పత్రాలను అందించారు.వారు తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్నిటిని తక్షణమే పరిష్కరించారు ఈ కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు...

# ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ప్రభాకర్ యాదవ్ నియామకం

శుభాకాంక్షలు తెలియచేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్




**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ ని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి కల్యాణిదుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకరావడమే తమ లక్ష్యమని తెలియచేస్తూ, బీసీ ల ఐక్యత కోసం పోరాడుతూ, రాష్ట్రంలో బీజేపీ అధిష్టానం చెప్పినట్టు బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యేందుకు కృషి చేస్తామని తెలియచేశారు. అలాగే తనకు శుభాకాంక్షలు తెలియచేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు సౌత్ ఇండియ జనరల్ సెక్రటరీ గా హేమలత రెడ్డి విరూపాక్ష నియామకం

**ఉప్పల్,మే 19, ప్రజా జ్యోతి :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు సౌత్ ఇండియ జనరల్ సెక్రటరీ గా విరూపాక్ష హేమలత ను నియమిస్తూ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సౌత్ ఇండియ జనరల్ సెక్రటరీ గా విరూపాక్ష హేమలత నియమితులైన సందర్భంగా మాట్లాడుతూ .. నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ , మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల



పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. "సంస్థ అభివృద్ధికి పనిచేస్తూనే హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందించి అవసరమైన కార్యక్రమాలు చేపడతామన్నారు. నా నియామకం బాధ్యతను పెంచిందన్నారు. జనరల్ సెక్రెటరీగా నియమితులైన హేమలతను పలువురు ప్రముఖులు, సంస్థ ప్రతినిధులు, సభ్యులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి అభినందనల వెల్లువ

శ్రీశైలంను సన్మానించిన మదర్ డైరీ డైరెక్టర్ జంగయ్య

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలం రాము



**యాచారం, మే 19 (ప్రజాజ్యోతి):** యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మోటే శ్రీశైలంకు నాయకుల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం తాడిపర్తి గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ జంగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలం రాము తదితరులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలంను కలిసే సన్మానించి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమాలనైనా అంకితభావంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి, అదిష్టానానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఇందుకోసం తమ సహకారం వెన్నంటే ఉంటుందని చెప్పారు. శ్రీశైలంను పార్టీ నాయకుడిగా గుర్తించి సాధారణ బీసీ నాయకునికి మండల అధ్యక్ష పదవి వరించడం హర్షించదగ్గ విషయం అన్నారు. శ్రీశైలం నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వారంతా కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు బైకని వినోద్ కుమార్, నీలం పాండు, యాచారం మహేష్, మోతకాని శ్రీకాంత్ తదితరులు శ్రీశైలంను సన్మానించిన వారిలో ఉన్నారు.

## లైవ్ మ్యూజికల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈవెంట్‌లలో ఒక కొత్త ప్రమాణం



**బంజారాహిల్స్,మే19(ప్రజాజ్యోతి) :** ఐరో సంస్థ అత్యంత విజయవంతంగా నిర్వహించిన వీఏఏ ద ఓజీస్ "తారా రమ్ పమ్ – – సెలబ్రిటీ సింగర్స్ అంతాక్షరి" కార్యక్రమం సంగీతం, వినోదం మరియు పాత జ్ఞాపకాల అద్భుత కలయికగా నిలిచింది. ఒక ప్రత్యేకమైన సంగీత సమరం తరహాలో ప్రదర్శితమైన ఈ కార్యక్రమంలో సెలబ్రిటీ గాయకులు మరియు ప్రదర్శకులు పాల్గొన్న అంతాక్షరి పోటీ ప్రేక్షకులను ఎంతగానో అలరించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎప్పటికీ గుర్తుండిపోయే పాత క్లాసిక్ పాటల నుండి నేటి చార్ట్‌బస్టర్ హిట్‌ల వరకు ప్రదర్శకులు తమ సంగీత ప్రతిభను మరియు స్టేజ్ పర్ఫార్మెన్స్‌ను అద్భుతంగా చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలోని ప్రత్యక్ష ప్రదర్శనలు, అప్పటికప్పుడు సాగిన సంగీత సంభాషణలు మరియు ఆకట్టుకునే ఇంటరాక్షన్లు అన్ని వయసుల ప్రేక్షకులకు "తారా రమ్ పమ్" కార్యక్రమాన్ని ఒక మరపురాని వినోద దృశ్యంగా మార్చాయన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి ఘనవిజయం సాధించడం పట్ల ఐరో ఆర్గనైజర్ ప్రదీప్ కొండిపర్తి, వైశ్య అచీవర్స్ అవార్డ్స్ డైరెక్టర్, డాక్టర్ నీలిమ వేముల మరియు ఇతర నిర్వాహక బృందం హర్షం వ్యక్తం చేసింది. మొదటి ప్రయత్నంలోనే సాధించిన ఈ అద్భుత విజయంతో.. "తారా రమ్ పమ్ -- సెలబ్రిటీ సింగర్స్ అంతాక్షరి" కార్యక్రమం నగరంలో లైవ్ మ్యూజికల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈవెంట్‌లలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందన్నారు.

## హయత్ నగర్ లో మహిళ అదృశ్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 19 (ప్రజాజ్యోతి)** ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ మహిళ తిరిగి ఇంటికి చేరుకోని సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ లోని లక్ష్మీ ప్రియ కాలనీలో బజారు శివ, భాను(21) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. ఈనెల 9వ తేదీన రాత్రి 12:47 నిమిషాలకు భాను భర్త శివ పనిమీద నాగర్ గుల్ లో ఉండగా భర్తతో ఫోన్ లో మాట్లాడింది. అనంతరం భరత శివ ఇంటికి చేరుకొని చూసేసరికి తన భార్య భాను ఇంట్లో కనిపించలేదు. బంధువుల ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో ఇరుగుపొరుగు ఇండ్లలో వెతికినా కూడా ఫలితం లేకపోయింది. భాను మొబైల్ ఫోన్ కు ఎన్నిసార్లు కాల్ చేసినా ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉంది. కుటుంబ సభ్యులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇంటి నుండి వెళ్లిపోయిన భాను ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 6301362509 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని యువకుడు

– ఆనవాళ్లు తెలిసినవారు కూకట్ పల్లి పోలీసులను సంప్రదించాలి



**కూకట్ పల్లి, మే19 (ప్రజా జ్యోతి) :** భాగ్యనగర్ కాలనీ ఉషా ముల్లపూడి రోడ్ లో మంగళవారం ఓ గుర్తు తెలియని యువకుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై ఓ యువకుడు స్పృహ లేకుండా పడి ఉన్నట్లు గుర్తించారు. స్పృహలో లేని యువకుడిని అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. యువకుడు స్పృహలో లేకపోవడంతో అతనికి సంబంధించిన పూర్తి వివరాలు లభించలేదు, ఆ యువకుడి 32 నుండి 36 సంవత్సరాల మధ్యలో ఉన్నట్లు గురించి ఎవరికైనా వివరాలు తెలిసిన యెడల కూకట్ పల్లి పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ లు కోరారు.

# ఫేజ్-1 రైల్వే ఎంప్లాయీస్ కాలనీ విస్తరణలో సీసీ రోడ్ల పనులకు శుభారంభం

– సీసీ రోడ్లతో మెరుగైన మౌలిక వసతులు





**అల్వాల్ మే 19 (ప్రజా జ్యోతి):** ఫేజ్-1 రైల్వే ఎంప్లాయీస్ కాలనీ ఎక్స్‌టెన్షన్, జీసీసీ గ్రౌండ్స్ సమీప ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఘనంగా శుభారంభం జరిగింది. చాలా కాలంగా సరైన రహదారి సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న కాలనీ వాసులకు ఈ పనులు ప్రారంభం కావడం ఆనందాన్ని కలిగించింది. ఈ కార్యక్రమానికి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (RWA) ప్రతినిధులు రఘునందన్ రావు, రమేష్, రాజేష్, నవీన్, శ్రీకాంత్, శ్రీధర్, శ్రావణి, అంజలి, గీత తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవా, వెంకటేష్, నవీన్, రాము, ఆనంద్, సందీప్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు. వారు ఈ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవ్వాలని ఆకాంక్షించారు.

ద ఇందిరా గాంధీ విగ్రహం పునర్ స్థాపనపై ప్రతినిధుల వినతి అదే రోజు, ఓల్డ్ ఆల్వాల్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం పునర్ స్థాపనకు సంబంధించిన అంశంపై జోనల్ కమిషనర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ఐ ఏ ఎస్(మల్కాజిగిరి జోన్, ఎం ఎం సి) గారికి ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ ఆల్వాల్ సర్కిల్ నాయకుల అభిప్రాయం మేరకు, ప్రస్తుత సర్కిల్‌లోనే విగ్రహాన్ని రోడ్డుకు సరైన విధంగా సెంటరింగ్ చేసి పునర్ స్థాపించాలని కోరారు. కొత్తగా రాతితో తయారు చేసిన విగ్రహాన్ని శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

జోనల్ కమిషనర్ స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి (మల్కాజిగిరి ఇన్‌చార్జ్), అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, కేబుల్ శేఖర్, ఉదయ్, సూర్య కిరణ్, సంజీవ్ గౌడ్, సంజీవ, శివ, రాజ నరసింహ రెడ్డి, కిట్టు రెడ్డి, సాయి రామ్ గౌడ్, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, ఇషాక్ ఖాన్, అక్రం, బల్వంత్ రెడ్డి, కృష్ణ గౌడ్, విష్ణు, శేషికళ, శకుంతల నాయుడు, మేరీ, గాయత్రి, లక్ష్మీ రాందేవి మరియు మరెందరో హాజరయ్యారు.

ఈ అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# అక్రమ సంబంధానికి అడ్డుగా మారిందనే అనుమానంతో కన్నకూతురి హత్య

– అల్వాల్‌లో సంచలనం.. తల్లి, ప్రియుడిని అరెస్ట్ చేసిన పోలీసులు





**అల్వాల్, మే 19 (ప్రజా జ్యోతి ):** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ చిన్నారి అనుమానాస్పద మృతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కన్న తల్లే తన ఆరేళ్ల చిన్నారిని ప్రియుడితో వివాహానికి అడ్డుగా ఉందనే భావనతో హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అల్వాల్ పోలీసుల వివరాల ప్రకారం, ఓల్డ్ అల్వాల్ ప్రాంతానికి చెందిన ఆరేళ్ల చిన్నారి తన్విక 16-05-2026 రాత్రి సమయంలో కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఇంటి పైభాగంలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌లో చిన్నారి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

Cr No. 469/2026 కింద దీనీ సెక్షన్లు 103(1), 61(2), 49, 238 ప్రకారం కేసు నమోదు చేసి, బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణమూర్తి పర్యవేక్షణలో అల్వాల్ డీఐ వీరబాబు, సెక్టార్ ఎస్ఐ రాఘవేందర్ తదితరులు దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాలను పరిశీలించగా మృతురాలి తల్లి రేఖ ప్రమేయం బయటపడినట్లు పోలీసులు తెలిపారు. రేఖకు 2020 సంవత్సరంలో దూరపు బంధువైన రాజుతో వివాహం జరిగినట్లు తెలిసింది. చిన్నారి తన్విక జన్మించిన అనంతరం భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో ఇద్దరూ విడిగా ఉంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, 2021లో తన్విక మొదటి పుట్టినరోజు సమయంలో రేఖకు పక్కింట్లో నివసించే సాయికుమార్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారి ఇద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు దర్యాప్తులో తేలింది. అయితే సాయికుమార్ వయస్సు కేవలం 20 సంవత్సరాలు కావడం, రేఖకు ఇప్పటికే వివాహం కావడం మరియు ఒక కుమార్తె ఉండటంతో అతని కుటుంబ సభ్యులు ఈ వివాహానికి నిరాకరించినట్లు తెలిసింది.

దీంతో చిన్నారి తన్విక తమ వివాహానికి అడ్డుగా మారుతోందని భావించిన రేఖ, సాయికుమార్ కలిసి ఆమెను హత్య చేయాలని ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు. తొలుత చిన్నారిని అల్వాల్ చెరువులో తోసి చంపాలని అనుకున్నప్పటికీ, అక్కడ రద్దీ ఎక్కువగా ఉండటం, ఇంటికి దూరంగా ఉండటం వల్ల ఆ యోచన విరమించుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

అనంతరం సాయికుమార్ సూచన మేరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చిన్నారిని ఇంటి వాటర్ ట్యాంక్‌లో ముంచి చంపేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో 16-05-2026న ఇంట్లో తమ్ముడు లేని సమయం చూసి చిన్నారిని "ఆడుకుందాం" అంటూ టెర్రస్‌పైకి తీసుకెళ్లిన రేఖ, వాటర్ ట్యాంక్‌లో ముంచి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు తెలిపారు. అనంతరం తన కుమార్తె కనిపించడం లేదంటూ నాటకమాడినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రియుడు సాయికుమార్‌తో వివాహానికి తన కుమార్తె ఆటంకంగా మారుతోందనే భావనతో, అతని ప్రేరేపణ మరియు ఒత్తిడితోనే ఈ దారుణానికి పాల్పడినట్లు రేఖ పోలీసుల ఎదుట అంగీకరించినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితురాలు రేఖతో పాటు సహ నిందితుడు బోనగిరి సాయికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అక్రమ మరియు అనైతిక సంబంధాల కారణంగా కుటుంబ సభ్యులనే హత్య చేస్తున్న ఘటనలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ప్రజలు కుటుంబ బంధాలకు ప్రాధాన్యత ఇస్తూ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఈ కేసును ఛేదించిన అల్వాల్ ఎస్‌హెచ్ఓ ప్రశాంత్, డీఐ వీరబాబు, ఎస్ఐ రాఘవేందర్ మరియు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## పనిపనిభారంఎక్కువ-వేతనాలు తక్కువ





-ఐకెపి వివోల డిమాండ్స్ పరిష్కరించాలి

-తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన

-మండల ఐకెపి వివోలు

**బషీరాబాద్ మే 19 ప్రజా జ్యోతి :**ఐకెపి వివోల డిమాండ్స్ పరిష్కరించాలని మంగళవారం రోజు బషీరాబాద్ తహశీల్దార్ కి వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బషీరాబాద్ మండల గ్రామ పంచాయతీ వివోలు సమైక్య భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి వివో లు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈనెల 18వ తారీకు నుండి తమ హక్కుల సాధనకై ఐకెపి వివోలు అందరు పాల్గొనాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఐకెపి వివోలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రభుత్వ ఉద్యోగులుగా మాదిరిగా అన్ని సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పని చేసే భారం పెరుగుతున్నప్పటికీ తగిన గుర్తింపు లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివోలు సంఘం సభ్యులు సాయిలు, వెంకటేష్, బుగ్గోజి,నర్సింలు,రేణుక,కవిత, వివిధ గ్రామాలకు చెందిన వివోలు తదితరులు పాల్గొన్నారు.

## టీబి వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

-టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన కార్యక్రమం

-వైద్యుల సలహాలు ఎంతో అవసరం

-గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ చంద్రకళ



**తాండూరు మే 19 ప్రజా జ్యోతి :-** ప్రస్తుతం ప్రతి ఒక్కరికి టీబీ వ్యాధిపై అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొత్లాపూర్ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ చంద్రకళ గ్రామ ప్రజలకు సూచించారు. మంగళవారం రోజు గ్రామంలో జిన్గుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ యం,ఆశా కార్యకర్తలు ఏర్పాటు చేసిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరు కూడా టీబి వ్యాధి పైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వ్యక్తిగత ఆరోగ్యం పైన పరీక్షలు నిర్వహించుకోవడం మరింత ధైర్యం ఇస్తుంది అన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే వైద్యుల సలహా మేరకు తగిన చికిత్స చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యా బృందం, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, మల్లేష్,ఎల్లప్ప, రాజు, వెంకటేష్, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

– కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మే 19(ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. మంగళవారం ఆయన అదనపు కలెక్టర్ వెంకటాచారి తో కలిసి వెంకటరమణ ఇండస్ట్రీస్, కామరెడ్డి గూడ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తక్షణమే స్వీకరించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మిల్లింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం నిల్వలు, రవాణా, హమాలి తో పాటు మిల్లింగ్ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వరి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి మిల్లులో సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పోలీస్, పౌర సరఫరాల శాఖ అధికారులు, మోహన్ కృష్ణ, సుదర్శన్ మిల్లు యాజమాన్యం పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి తక్షణ చర్యలు

**– కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం**



**వికారాబాద్ ప్రతినిధి, మే19(ప్రజా జ్యోతి):** జిల్లాలో బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నియామకాన్ని తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్దేశిత ఫార్మాట్‌లో బీఎల్ఏల జాబితాలను సమర్పించాలని కోరారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఓటరు మ్యాపింగ్ ఇప్పటికే లక్ష్యానికి అనుగుణంగా పూర్తయిందని తెలిపారు. జూన్ 15లోపు ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ పూర్తి చేయాలని, జూన్ 5లోపు క్లెయిమ్‌ల పరిష్కారం జరగాలని గడువు విధించారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ప్రక్రియను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. చనిపోయిన, వలస వెళ్లిన, ద్వంద్వ ఓటర్లను ఖచ్చితంగా గుర్తించాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారంలను తప్పులేకుండా నింపేందుకు బీఎల్ఓలకు శిక్షణ ఇవ్వాలని, పోలింగ్ కేంద్రాల వారీగా వారి వివరాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ హాలి తదితర అధికారులు పాల్గొన్నారు.

## "ఓ పిలగో రాజిరెడ్డి" జానపద గీతం ఆవిష్కరణ

**– కళలకు ప్రోత్సాహం అవసరం**

**–డా. మెతుకు ఆనంద్**





**వికారాబాద్ ప్రతినిధి, మే 19(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మండలం ఫుల్ మద్ది గ్రామానికి చెందిన యువకుడు వినీత్ రూపొందించిన జానపద గీతం "ఓ పిలగో రాజిరెడ్డి"ను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండలం తో పాటు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ జానపద పాటలు భారతీయ సంస్కృతికి ప్రతీకలని, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. వినీత్ భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

## పరిగి 12, 13 వార్డుల్లో నేడు ఎస్ఐఆర్ కార్యక్రమం



**పరిగి, మే 19 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని 12వ వార్డు అలాగే 13వ వార్డు ప్రజలకు ప్రత్యేక ఓటరు సర్వే (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు పురపాలక సంఘం కమిషన్ వెంకటయ్య తెలిపారు. నేడు ఉదయం 9 గంటలకు మేదరి శ్రీను ఇంటి వద్ద బీఎల్వోలు, జీపీవోలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. వార్డుల పరిధిలోని ప్రజలు తమ పాత అలాగే కొత్త ఓటర్ ఐడీ కార్డులను వెంట తీసుకువచ్చి ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఓటరు వివరాల సరిచూడడం, నవీకరణ కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజలు తప్పకుండా హాజరై సహకరించాలని పరిగి పురపాలక సంఘం కమిషన్ తోపాటు 13వ వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ విజ్ఞప్తి చేశారు.

## ప్రజలతో అమర్యాదగా ప్రవర్తిస్తున్న సీసీ నరేందర్‌ను వెంటనే తొలగించాలి

**– ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లేశం**



**వికారాబాద్ ప్రతినిధి, మే19 (ప్రజా జ్యోతి):** జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులతో అమర్యాదగా ప్రవర్తిస్తున్న కలెక్టర్ సీసీ నరేందర్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని వికారాబాద్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ పి. మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి ఫిర్యాదు చేశారు. మంగళవారం ప్రజల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు అపాయింట్మెంట్ కోరిన సమయంలో సీసీ నరేందర్ తనతో బెదిరింపు ధోరణిలో మాట్లాడి, అసభ్యంగా ప్రవర్తించారని మల్లేశం ఆరోపించారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతతో వచ్చిన తనను గౌరవించకుండా అవమానకరంగా వ్యవహరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి కార్యాలయానికి వచ్చినప్పటికీ, సీసీ నరేందర్ వారితో దురుసుగా ప్రవర్తిస్తూ, తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విధమైన ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రజలకు సేవ చేయాల్సిన అధికారుల నుంచి ఇలాంటి వైఖరి అసహ్యకరమని అన్నారు. ప్రజల భావాలను గౌరవిస్తూ, జిల్లా పరిపాలనపై నమ్మకం నిలబెట్టేందుకు సీసీ నరేందర్‌పై తక్షణ చర్యలు తీసుకొని, ఆయనను పదవి నుంచి తొలగించాలని మల్లేశం విజ్ఞప్తి చేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు :

**– అన్నదాతల అవగాహన కార్యక్రమం**



**కొడంగల్ మే 19 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 23, 2026 వరకు నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం రావులపల్లి రైతు వేదిక లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది, పత్తి, వరి పంటల సాగులో యూరియా వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పురుగు నివారణ వంటి అంశాలపై వ్యవసాయ కళాశాల -పాలెం నుండి విచ్చేసిన డా॥ శ్రీ జు సత్యనారాయణ , సాయిల్ సైన్స్ శాస్త్రవేత్త, శ్రీ.బి. పరమేష్ శాస్త్రవేత్త లు రైతులకు అవగాహన కల్పించారు.

అవగాహన కార్యక్రమంలోని ముఖ్యాంశాలు:

**యూరియా వినియోగం:**

కంది, పత్తి, వరి పంటలకు అవసరానికి మించి యూరియా వాడకూడదని, మట్టి పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు.

**నేల ఆరోగ్య పరిరక్షణ:**

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువులు మరియు పచ్చిరొట్ట ఎరువులు వాడటం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.

**పురుగు నివారణ:**

పత్తి పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ల నివారణకు సమీకృత సస్య రక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు.

**పంట మార్పిడి:**

పంట మార్పిడి విధానం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి, తెగుళ్ల తీవ్రత తగ్గుతుందని తెలిపారు.

నీటి యాజమాన్యం డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక సాగు నీటి పద్ధతులను అనుసరించి నీటిని ఆదా చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్ల పద్మమ్మ , మండల వ్యవసాయ అధికారి చీ. శ్రీలత, ాజూ ా. సుమ మరియు రావులపల్లి గ్రామ పెద్దలు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యాలల పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా వేసవి శిబిరం:

**– విద్యార్థుల సర్వతో ముఖాభివృద్దే లక్ష్యం!**

**– హాజరైన ఎంపీడీవో శ్రీనిజ, ఎంఈఓ మహిపాల్ రెడ్డి**

**– ప్రాంచిన కలలను మట్టి పాత్రల తయారీలో విద్యార్థులతో కలిసి సందడి చేసిన అధికారులు**





**యాలాల్ మే 19 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని 21 పీఎం శ్రీ పాఠశాలల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు అత్యంత ఉత్సాహభరితంగా సాగుతున్నాయి.15 రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరంలో భాగంగా,యాలాల పీఎం శ్రీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌నకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తోంది.సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని తమలోని సృజనాత్మక నైపుణ్యాలకు పదును పెడుతున్నారు.

**ప్రత్యక్ష అనుభూతిని పొందిన ఎంపీడీవో శ్రీనిజ:**

ఈ శిబిరంలో భాగంగా నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో యాలాల ఎంపీడీవో శ్రీనిజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ-చేతివృత్తుల ప్రాధాన్యతను వివరిస్తూ, స్థానిక కుమ్మరి నిష్ణాతుల చేత మట్టితో చిన్న చిన్న వస్తువుల తయారీని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనిజ స్వయంగా విద్యార్థులతో కలిసి మట్టి వస్తువులను తయారు చేస్తూ, వారితో ప్రత్యక్ష అనుభవాన్ని పంచుకోవడం విశేషం. పర్యావరణానికి అనుకూలమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు.

నైపుణ్యాల వేదికగా 15 రోజులు ఎంఈఓ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సుప్తచేతనావస్థలోని నైపుణ్యాలను, సర్వతోముఖాభివృద్ధిని వెలికితీయడమే ఈ వేసవి శిబిరం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ 15 రోజుల్లో ప్రతిరోజూ ఒక సరికొత్త అంశంపై నిష్ణాతులైన వాలంటీర్లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇండోర్ గేమ్స్, ఆటలు, పాటలు, దేశభక్తి గేయాలు, చూచిరాత (హ్యాండ్‌రైటింగ్)తో పాటు శాస్త్రీయ నృత్యమైన కూచిపూడిలో ప్రావీణ్యం, మేధస్సుకు పదును పెట్టే ఇంద్రజాలం (మ్యాజిక్ ట్రిక్స్), చేతివృత్తులపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని ఆయన వివరించారు.

కుమ్మరి కళాకారులను ఘనంగా సన్మానించారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధ రామేశ్వర్, కవయిత్రి మొల్ల కళ వేదిక అధ్యక్షులుకేవీఎం వెంకట్, ఉపాధ్యాయులు భ్రమరాంబ,సంధ్య,భార్గవి, నరేష్, విశ్వనాథ్ పూర్ సర్పంచ్ శివశంకర్ స్థానిక చేతివృత్తుల కళాకారులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు చల్లని త్రాగునీరు,అరటి పండ్ల పంపిణీ

**సేవా దృక్పథంతో సేవలు అందిచడం అభినందనీయం**

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి**



**యాలాల : (మే 19) ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని మాలకుంట చెరువు సమీపంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు యాలాల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి చల్లని త్రాగునీరు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కూలీల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు పేరి రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండుటెండల్లో తమకు త్రాగునీరు,పండ్లు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

**విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు**



**రాజన్న సిరిసిల్ల :** నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగం గా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహిం చనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు.జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ను కలిసిన టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటి సభ్యులు

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ లింగ్య నాయక్ ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కమిషన్ కో–ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్ మరియు సభ్యులు కలవడం జరిగినది.ఇటీవల రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి చుడి బజార్ లోని ఈసీఐఎల్ ఇంజనీర్లచే ఈవీఎం లను చెకింగ్/ఎఫ్ ఎల్ సి ప్రక్రియ ప్రారంభించడం జరిగినది.రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ మరియు కార్పొరేషన్ ఎలక్షన్ కోసంఉపయోగించునున్న ఈ ఓ2 మోడల్ ఈవీఎం మాషింలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారురాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బ్యాలెట్ ఓటింగ్ విధానానికే ప్రాధాన్యం ఇస్తుందని తెలపడం జరిగినది, ఒకవేళ, ఈవీఎంతో ఎన్నికలు జరిగితే, ఓ2 మోడల్ మెషీన్లను ఉపయోగించడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎందుకంటే ఈ ఓ2 మోడల్ ఈవీఎం లకు వివిపిఏటీ ( ఎనీబివతీ ఎవతీతిటతిజీఎశ్రీవ ఖజీజూవతీ ంబీటతిబి ఎతీజీతిశ్రీ ) సౌకర్యం లేదు, ఓటర్లు ఇచ్చిన ఓటు సరిగ్గా వారు ఇష్టపడే అభ్యర్థికి పోయిందో తెలుసుకునే సౌకర్యం లేదు అందువలన ఎన్నికలకు బ్యాలెట్ పేపర్‌ను వినియోగించాలని కోరారు.ఈ సమావేశంలో టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు సింగిశెట్టి జగదీశ్వర్ రావు, గోపిశెట్టి రాఘవేందర్, టీ. రేవతి గౌడ్, కాసభ శ్రీనివాస్ రావు పాల్గొనడం జరిగినది.

## హైదరాబాద్‌లో దారుణం

### మహిళలను చీరలెత్తి చూస్తున్న చైన్ స్నాచర్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉన్న మణికొండ, అల్కాపూర్ టౌన్‌షిప్‌లో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పట్టపగలే, జనసంచారం ఉన్న ప్రాంతంలో ఒక మహిళ పట్ల జరిగిన ఈ అసభ్య ప్రవర్తన మహిళా భద్రతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తుతోంది. మణికొండ, అల్కాపూర్ టౌన్‌షిప్‌లో అత్యంత వికృతమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాధారణంగా చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాల గురించి వినే ప్రజలకు, ఇప్పుడు వీధుల్లో మహిళల పట్ల జరుగుతున్న అసభ్య ప్రవర్తన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు నంబర్ 4లోని ప్రణతి ఈషా అపార్ట్‌మెంట్ సమీపంలో.. తన చిన్నారితో కలిసి స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న ఒక మహిళపై ఒక టీనేజ్ బాలుడు అత్యంత నీచంగా ప్రవర్తించాడు. వెనుక నుంచి వచ్చి ఆమె దుస్తులను ఎత్తి వికృత చేష్టలకు పాల్పడి, అక్కడి నుంచి పారిపోయాడు.ఈ మొత్తం ఉదంతం అక్కడ ఉన్న సిసిటివి కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యింది. పట్టపగలు, అందరూ చూస్తుండగానే జరిగిన ఈ ఘటన చూస్తుంటే.. నేరస్థులకు చట్టం అన్నా, పోలీసులన్నా ఎంత చులకన భావం ఉందో అర్థమవుతోంది. కేవలం అల్లరి పనిలా కాకుండా, ఇది ఒక మహిళ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే తీవ్రమైన వేధింపుగా స్థానికులు పరిగణిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలతో వెళ్తున్న తల్లులను ఇలాంటి మానసిక రోగులు లక్ష్యంగా చేసుకోవడం భయాందోళనలకు గురిచేస్తోంది. అల్కాపూర్ టౌన్‌షిప్ వంటి ప్రాంతాల్లో కూడా మహిళలకు రక్షణ కరువైందని బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానిక నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం చైన్ స్నాచింగ్‌ల నుంచే కాదు, ఇలాంటి వికృత బుద్ధి గల వారి నుంచి కూడా మా ఆడబిడ్డలను కాపాడుకోవాల్సి వస్తోంది అని స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి ఘటనలు కేవలం వ్యక్తిగత వేధింపులు మాత్రమే కావు.. ఇవి సమాజంలో పెరుగుతున్న వికృత పోకడలకు అద్దం పడుతున్నాయి. సోషల్ మీడియా ప్రభావమో లేదా సరైన పర్యవేక్షణ లేకపోవడమో కానీ, మైనర్లు కూడా ఇలాంటి దారుణాలకు పాల్పడటం ఆందోళనకరం. పోలీసులు వెంటనే స్పందించి, నిందితుడిని పట్టుకోవడమే కాకుండా, ఇలాంటి ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## మద్యం తాగించి స్టూడెంట్‌పై రేప్

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివారులోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. తోటి విద్యార్థినిపై ఓ ఇంజినీరింగ్ విద్యార్థి అత్యాచారానికి పాల్పడ్డాడు. నమ్మి వెంట వెళ్లిన స్నేహితురాలికి మద్యం తాగించి, లైంగిక దాడి చేశాడు. బాధితురాలు ధైర్యం ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన ఉడుతల ఉదయ్ ఇబ్రహీంపట్నంలోని ఒక ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. మే 14న తేదీన రాత్రి తన క్లాస్‌మేట్ అయిన ఒక యువతిని టీ తాగడానికి వస్తావా అని పిలిచి, తన కారులో దిల్‌సుఖ్‌నగర్‌కు తీసుకెళ్లాడు. అనంతరం వారు కారులో ఇబ్రహీంపట్నం తిరిగి వస్తున్న సమయంలో ఉదయ్ మద్యం కొనుగోలు చేశాడు. తన ప్లాన్ ప్రకారం బీడీఎల్ రోడ్డులోని నిర్మానుష్య ప్రదేశానికి కారును తీసుకెళ్లి, అక్కడ విద్యార్థినికి బలవంతంగా మద్యం తాగించాడు. ఆమె మత్తులోకి వెళ్లాక, ఇబ్రహీంపట్నంలోని ఒక గదికి కారులో తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై మే 17న బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు ఉడుతల ఉదయ్‌ను సోమవారం నాడు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

**ఉరేసుకుని నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య..**

తీవ్రమైన తలనొప్పిని భరించలేక ఓ నర్సింగ్ విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో ఈ విషాదం చోటుచేసుకుంది. దంతాలపల్లి ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఊడ్గుల గౌరయ్య, సోమక్క దంపతుల చిన్న కుమార్తె ఊడ్గుల దివ్య (21) వరంగల్‌లోని ఒక కాలేజీలో నర్సింగ్ కోర్సు చదువుతోంది. 4 రోజుల క్రితమే ఆమె పెద్దముప్పారంలోని తన ఇంటికి వచ్చింది.దివ్య గత కొంతకాలం నుంచి తీవ్రమైన తలనొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో నొప్పి తీవ్రతను భరించలేక ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సోమవారం నాడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. అనంతరం శవ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వర్ధన్నపేటలో ఆసుపత్రికి తరలించారు.తల్లిదండ్రులు దివ్యకు వివాహం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న సమయంలోనే ఇలా జరగడం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. కుమార్తె మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. కుమార్తె ఆత్మహత్యపై తండ్రి గౌరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## 2 పాములతో 20 కోట్లా..

**వరంగల్ :** వరంగల్ నగరంలో రెండు తలల పాము రెడ్ సాండ్ బోవా అక్రమ రవాణా గుట్టును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. గ్రే మార్కెట్‌లో కోట్లాది రూపాయల విలువ చేసే ఈ అరుదైన పాములను విక్రయించేందుకు ఒక ముఠా ప్రయత్నిస్తోందన్న పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు, ఒక సినిమా ఫక్కీలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడు రెండు సజీవమైన ఇండియన్ రెడ్ సాండ్ బోవా పాములను బ్యాగ్‌లో దాచుకుని కస్టమర్ల కోసం ఎదురుచూస్తున్న సమయంలో అధికారులు దాడి చేశారు. ఈ పాములకు అంతర్జాతీయ బ్లాక్ మార్కెట్‌లో కళ్లు చెదిరే ధర పలుకుతోంది. ఒక్కో పాము నాణ్యత, బరువును బట్టి సుమారు రూ. 2 కోట్ల నుండి రూ. 25 కోట్ల వరకు విక్రయిస్తారని సమాచారం. కేవలం అక్రమ సంపాదన కోసమే ఈ అరుదైన జీవులను వేటాడుతున్నట్లు విచారణలో తేలింది. ఈ పాములకు గ్రే మార్కెట్‌లో ఇంత భారీ ధర పలకడానికి ప్రధాన కారణం మూఢనమ్మకాలే. వీటితో క్షుద్ర పూజలు చేస్తే అదృష్టం వస్తుందని, అపారమైన గుప్త నిధులు లభిస్తాయని కొందరు నమ్ముతుంటారు. వీటితో పాటు కొన్ని రకాల ఆయుర్వేద మందుల తయారీలోనూ, లైంగిక పటుత్వానికి సంబంధించిన ఔషధాలలోనూ వీటిని ఉపయోగిస్తారన్న ప్రచారం ఉండటంతో అంతర్జాతీయ స్థాయిలో వీటికి విపరీతమైన గిరాకీ ఏర్పడింది. నిజానికి వీటికి రెండు తలలు ఉండవు. వీటి తోక భాగం కూడా తల ఆకారంలో మొద్దుబారి ఉండటంతో వీటిని రెండు తలల పాములు అని పిలుస్తారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం వీటిని పట్టుకోవడం, విక్రయించడం తీవ్రమైన నేరం. ఈ అక్రమ రవాణా వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

## బండి భగీరద్ కేసులో క్రెడిట్ వార్

**హైదరాబాద్ :** బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో పెను తుపానును సృష్టిస్తోంది. ఈ కేసు కేవలం చట్టపరమైన పరిధిని దాటిపోయి రాజకీయంగా మారింది. బీజేపీ, కాంగ్రెస్ ను ఒకే గాటన కట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. మరో వైపు అధికార కాంగ్రెస్ , బీజేపీ మధ్య ఒక హై–వోల్టేజ్ మైండ్ గేమ్ కు వేదికైంది. తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు బండి భగీరథ్ కేసు చుట్టూ తిరుగుతున్నాయి. బీజేపీ దశ మారుస్తారని భావిస్తున్న కీలక నేత కుమారుడు కావడం.. భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం, ఆయన లొంగిపోవడం వంటి పరిణామాలు రాష్ట్రంలో రాజకీయ వేడిని పెంచాయి. ఈ కేసును కాంగ్రెస్ సర్కార్ ఒక బలమైన రాజకీయ ఆయుధంగా మలచుకుంటుండగా, బీజేపీ దీనిని హనీ ట్రాప్‌గా అభివర్ణిస్తూ ఎదురుదాడికి దిగుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేస్తున్నాయని ఆరోపిస్తోంది. బండి సంజయ్ బర్తరఫ్‌కు కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఆయన మంత్రిగా ఉంటే.. కేసును ప్రభావితం చేస్తారని అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కేసు నమోదైన నాటి నుంచే దర్యాప్తులో ఎందుకు జాప్యం జరుగుతోందని డీజీపీని ప్రశ్నించడం ద్వారా, తన ప్రభుత్వం చట్టం అమలులో ఎవరికీ మినహాయింపు ఇవ్వదని గట్టి సందేశం పంపారు. కేంద్ర మంత్రి కుమారుడైనా సరే వదిలేది లేదని చెప్పడం ద్వారా, ప్రజల్లో తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా మహిళల భద్రత, పోక్సో కేసుల తీవ్రతను ప్రస్తావిస్తూ బీజేపీని ఆత్మరక్షణలో పడేసేలా కాంగ్రెస్ తన సోషల్ మీడియా విభాగాన్ని రంగంలోకి దింపింది.మరోవైపు బీజేపీ ఈ కేసును నేరుగా బండి సంజయ్ రాజకీయ ప్రతిష్టపై జరిగిన దాడిగా చిత్రీకరిస్తోంది. ప్రధాని మోదీ సభ , హిందూ ఏక్తా యాత్రల సమయంలోనే ఈ కేసును వెలుగులోకి తేవడం వెనుక లోతైన కుట్ర ఉందని బండి సంజయ్ ఆరోపిస్తున్నారు. నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకే నా కుమారుడిని టార్గెట్ చేశారు అనేది బీజేపీ ప్రధాన వాదన. అంతేకాకుండా, బాధితురాలు మైనర్ కాదని, ఆమెకు రెండు వేర్వేరు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు ఉన్నాయనే వార్తలను బీజేపీ సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ వచ్చింది. అయితే బీజేపీకి ఏదీ కలసి రాలేదు. బాధితురాలు మైనర్‌గా తేలడంతో జైలుకు వెళ్లక తప్పలేదు. ఈ గొడవ వల్ల క్షేత్రస్థాయిలో బీజేపీ కార్యకర్తలు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇది కేవలం భగీరథ్ వ్యక్తిగత విషయం కాదని, పార్టీ గౌరవానికి సంబంధించిన అంశంగా వారు భావిస్తున్నారు. కాంగ్రెస్ మాత్రం తన న్యాయ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి దీనిని ఒక ఉదాహరణగా చూపిస్తోంది. ఈ రెండు పార్టీలను ప్రజల్లో దోషులుగా నిరూపించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ కేసు దర్యాప్తు వేగం పుంజుకునే కొద్దీ తెలంగాణ రాజకీయం మరిన్ని మలుపులు తిరగడం ఖాయం.

కొత్త కేసులతో ఇబ్బందులు

బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దర్యాప్తు ముమ్మరం చేసిన కొద్దీ ఈ కేసులో రోజుకో కొత్త ట్విస్ట్ వెలుగులోకి వస్తోంది. తాజాగా ఈ కేసులో పోలీసులు నిందితుడు బండి భగీరథ్‌పై మరింత కఠినమైన బీఎన్ఎస్ సెక్షన్‌ను జోడించారు. ఒకే బాధితురాలిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు అభియోగాలు ఉండటంతో పోలీసులు ఈ కొత్త సెక్షన్‌ను నమోదు చేసినట్లు తెలుస్తోంది.ఈ కేసుకు సంబంధించి బండి భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (ఃఔా) లోని 64(2)(ఎ) సెక్షన్‌ను అదనంగా చేర్చారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన ఈ సెక్షన్‌ను జోడించడంతో నిందితుడికి చట్టపరంగా ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు. ఈ కొత్త కేసు ప్రకారం తప్పు చేసినట్లు రుజువైతే భగీరథ్‌కు 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుందని

## సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ డ్రైవ్.. 300 మందిపై కేసులు





**సైబరాబాద్ :** పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి ట్రాఫిక్ ×, జి హన్మంతరావుతెలిపారు.ఈ డ్రైవ్‌లో భాగంగా 300 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.253 ద్విచక్ర వాహనదారులు,09 ఆటోలు,38 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---232 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 35 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,33 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చునున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (11.05.2026--16.05.2026) లో మొత్తం 96 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో 07 మందికి జరిమానా, జైలు శిక్ష,02 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,87 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.






Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com